సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర'-నేడు జరిగేది రేపటి 'చరిత్ర'



TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 195



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



సోమవారం । 7 సెప్టెంబర్ । 2026 । పేజీలు : 6







# కుత్బుల్లాపూర్‌లో గులాబీ గర్జన!

**కాం్రగెస్ వెయ్యి రోజుల పాలనపై**
**ఐదు రోజులుగా బీఆర్ఎస్ నిరసనల హోరు**
**హామీల నుంచి ధర్నాల దాకా...**
**420 హామీలపై 420 అడుగుల బ్యానర్‌తో మొదలైన సమరం**

రెవెన్యూ కార్యాలయాల ఎదుట ఆందోళన... వంటా వార్పుతో మహిళల నిరసన... యువతతో మరోసారి ఉద్యమబాట!స్పెషల్ కరస్పాండెంట్ కుత్బుల్లాపూర్ తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉద్యమ వాతావరణాన్ని తలపించేలా కుత్బుల్లాపూర్లో బీఆర్ఎస్ శ్రేణులు వరుస నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వారం రోజుల పాటు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలి నాలుగు రోజులు విభిన్న రూపాల్లో ఆందోళనలు జరిగాయి.బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే లక్ష్యంగా ఈ నిరసనలు చేపట్టామని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. మరోవైపు ప్రభుత్వం తన పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ రాజకీయ వాదోపవాదాల మధ్య కుత్బుల్లాపూర్లో నాలుగు రోజులుగా నిరసనల వాతావరణం కొనసాగింది.



### హామీల లెక్కలు అడిగిన గులాబీ శ్రేణులు

కుత్బుల్లాపూర్ చౌరస్తా... సాధారణంగా నిత్యం రద్దీగా కనిపించే ఈ ప్రాంతం తొలి రోజు రాజకీయ నిరసనకు వేదికగా మారింది.'420 హామీలు... 420 అడుగుల బ్యానర్' అంటూ బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న నిరసన చేపట్టాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ భారీ బ్యానర్ను ప్రదర్శించారు.ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, మహిళలకు ఇచ్చిన హామీలు, యువతకు ఉద్యోగాల హామీలు వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

### 'ఎన్నికల ముందు హామీల వర్షం... అధికారంలోకి వచ్చాక అమలు ఎక్కడ?'

ఇదే ప్రశ్నను బీఆర్ఎస్ నాయకులు తొలి రోజు ఆందోళనకు ప్రధాన అస్త్రంగా మార్చుకున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ, వాటి అమలు పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ , ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు.ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతూ అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు హామీలు, మహిళలకు ఆర్థిక సహాయం, కల్యాణలక్ష్మికి తులం బంగారం వంటి ఎన్నికల హామీలను ఆయన ప్రస్తావించారు.

### రాజకీయంగా వేడెక్కిన వాతావరణం

కేసీఆర్ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలను కూడా బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. తమను విమర్శించే ముందు ప్రభుత్వం తన వెయ్యి రోజుల పాలనలో ఏమి చేసిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.తొలి రోజు కార్యక్రమంతోనే కుత్బుల్లాపూర్లో నిరసనల శ్రేణికి శ్రీకారం చుట్టింది.




**డబుల్ బెడ్రూమ్... ఇందిరమ్మ ఇళ్లు... జీవో 59**

**పేదల ఇళ్ల విషయంలో పారదర్శకత కావాలి**

**రెండో రోజు నిరసన మరింత స్థానిక సమస్యల వైపు మళ్లింది**

కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు నిర్వహించాయి.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఎ_59 కింద ఇళ్ల క్రమబద్ధీకరణ వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు.

## పేదల ఇంటి కల...

## రాజకీయాల మధ్య నలిగిపోతోందా?

ఇదే ప్రశ్నను బీఆర్ఎస్ నాయకులు రెవెన్యూ కార్యాలయాల ముందు లేవనెత్తారు.అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి దరఖాస్తుదారులకు స్పష్టత ఇవ్వాలని, కుత్బుల్లాపూర్లో ఎక్కడ ఇళ్లు నిర్మిస్తున్నారు? ఎప్పుడు నిర్మాణాలు ప్రారంభమవుతాయి? ఎప్పటిలోగా లబ్ధిదారులకు అందిస్తారు? అనే అంశాలపై ప్రభుత్వం వివరాలు వెల్లడించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.జీవో 59 కింద పెండింగ్లో ఉన్న





## రెండో రోజు... రెవెన్యూ ఆఫీసుల ముందు

# గులాబీ ధర్నా!

దరఖాస్తులను పరిష్కరించి పేదల ఇళ్లను క్రమబద్ధీకరించాలని కోరారు.

## వినతిపత్రాలతో ముగిసిన ధర్నా

నిరసన అనంతరం రెవెన్యూ ఉన్నతాధికారులకు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రాలు సమర్పించారు.డబుల్ బెడ్రూమ్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత, ఎ_59 దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.రెండో రోజు నిరసన ద్వారా రాష్ట్రస్థాయి రాజకీయ అంశాలను పక్కనపెట్టి స్థానిక ప్రజల ఇళ్ల సమస్యలను కేంద్రంగా చేసుకుని బీఆర్ఎస్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది.
















# మూడో రోజు... మళ్లీ ఉద్యమ కాలం నాటి

# వంటా వార్పు!

## మహిళల చేతుల్లో వంట పాత్రలు...

## ప్రభుత్వంపై నిరసన స్వరాలు

మూడో రోజు ఆందోళనకు పూర్తిగా భిన్నమైన రూపాన్ని ఎంచుకున్నా రు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్‌స్టాప్ వద్ద బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు 'వంటా వార్పు' నిర్వహించారు.వంటా వార్పు కార్యక్రమం ద్వారా తెలంగాణ ఉద్యమ రోజులను గుర్తుచేస్తూ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. 'వంటింటి నుంచి ఉద్యమ వేదిక దాకా... మహిళల నిరసన!'మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను బీఆర్ఎస్ నాయకులు ప్రస్తావించారు.అలాగే వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో మహిళలను ఆకర్షించేందుకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.మహిళలే తీర్పు ఇస్తారన్న బీఆర్ఎస్మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, రానున్న ఎన్నికల్లో మహిళలు తగిన సమాధానం చెబుతారని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు.వంటా వార్పులో స్వయంగా పాల్గొన్న నాయకులు మహిళలతో కలిసి నిరసన తెలిపారు.ఇక్కడ రాజకీయ నిరసనకు మరో కోణం కనిపించింది.వంట పాత్రలు... మహిళలు... నినాదాలు.ఇవి కలిసి ఉద్యమ కాలం నాటి వాతావరణాన్ని తలపించాయి.














# నాలుగో రోజు... యువతతో గులాబీ దండు

నాలుగో రోజు నిరసన కార్యక్రమం యువత, విద్యార్థుల సమస్యలపై కేంద్రీకృతమైంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన యువత, విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.'ఉద్యోగం కోసం ఎదురు చూపులు... హామీల కోసం యువత ప్రశ్నలు!'ఎన్నికల సమయంలో మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని చేసిన హామీలను బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఉద్యోగాల విషయంలో నిరుద్యోగ యువత ఎదురుచూస్తోందని వారు విమర్శించారు.ఉద్యోగాల కోసం యువత రోడ్లపైకి వస్తే పోలీసులను ఉపయోగించి అరెస్టులు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. జెన్-జీ ఓటు



బ్యాంకుపై కన్నునేటి యువత

## ఉద్యోగాలు ఎక్కడ? జాబ్ క్యాలెండర్ ఎక్కడ? యూత్ డిక్లరేషన్ హామీలపై బీఆర్ఎస్ ప్రశ్నల వర్షం



అవకాశం ఇచ్చిన యువత మరోసారి అదే పరిస్థితి ఎదురుకాకుండా జాగ్రత్తగా ఉందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి యువత సమాధానం చెబుతుందని హెచ్చరించారు.

## హామీలే ప్రధాన అస్త్రం...

ఈ నాలుగు రోజుల ఆందోళనల్లో బీఆర్ఎస్ పదే పదే ప్రస్తావించిన అంశం ఎన్నికల హామీలు.ఆరు గ్యారెంటీలు, మహిళలకు ఆర్థిక సహాయం, రైతు భరోసా, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు హామీలు, కల్యాణలక్ష్మి, తులం బంగారం, పెన్షన్లు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.దీనికి తోడు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, ఎ_59 వంటి స్థానిక సమస్యలను కూడా నిరసనల్లో భాగం చేశారు. అంటే రాష్ట్రస్థాయి రాజకీయ విమర్శలతో పాటు నియోజకవర్గ స్థాయి సమస్యలను కలిపి బీఆర్ఎస్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది.

## నాలుగు రోజులు... నాలుగు నిరసన రూపాలు!

కుత్బుల్లాపూర్లో జరిగిన నాలుగు రోజుల కార్యక్రమాలను పరిశీలిస్తే బీఆర్ఎస్ వ్యూహం స్పష్టంగా కనిపిస్తుంది. మొదటి రోజు - భారీ బ్యానర్తో హామీలపై పోరాటంరెండో రోజు - రెవెన్యూ కార్యాలయాల ఎదుట పేదల ఇళ్ల సమస్యలపై ధర్నామూడో రోజు - వంటా వార్పుతో మహిళల సమస్యలపై నిరసననాలుగో రోజు - యువత, విద్యార్థులతో ఉద్యోగాలపై ఆందోళనఅంటే... ఒకే అంశంపై కాకుండా సమాజంలోని వివిధ వర్గాలను టచ్ చేస్తూ నిరసన కార్యక్రమాలను కొనసాగించడం బీఆర్ఎస్ వ్యూహంగా కనిపిస్తోంది.





### కుత్బుల్లాపూర్ కేంద్రంగా బీఆర్ఎస్ యాక్షన్ ప్లాన్?

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాజకీయంగా కీలకమైన ప్రాంతం. ఇక్కడ వరుసగా నాలుగు రోజుల పాటు భారీ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బీఆర్ఎస్ తన క్యాడర్ను మరోసారి యాక్టివ్ మోడ్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, పార్టీ క్యాడర్ను ప్రజా సమస్యలపై కదిలించడం, ప్రభుత్వ హామీలను ప్రజలకు గుర్తు చేయడం, స్థానిక సమస్యలపై ఆందోళనలు నిర్వహించడం ద్వారా రాజకీయంగా బలాన్ని చూపించాలనే వ్యూహం కనిపిస్తోంది.ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగడం కూడా నియోజకవర్గంలో పార్టీ నాయకత్వ సమన్వయాన్ని చూపించే ప్రయత్నంగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.









## ముందుంది మరో మూడు రోజులు!

వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో తొలి నాలుగు రోజులు ముగిశాయి.ఇప్పటికే హామీలు, ఇళ్ల సమస్యలు, మహిళల సమస్యలు, యువత ఉద్యోగాల అంశాలు తెరపైకి వచ్చాయి.మిగిలిన రోజుల్లో ఏ అంశాలను బీఆర్ఎస్ ప్రధానంగా ఎంచుకుంటుంది స్థానిక సమస్యలపై మరిన్ని ఆందోళనలు చేస్తుందా? లేదా రాష్ట్ర ప్రభుత్వంపై మరింత రాజకీయ దాడిని పెంచుతుందా? ఇది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

1 మొదటి రోజు: 420 హామీలు...

420 అడుగుల బ్యానర్... కుత్బుల్లాపూర్లో కాంగ్రెస్కు బీఆర్ఎస్ షాక్!

2 రెండో రోజు:పేదల ఇంటి కలపై రాజకీయ రగడ...

రెవెన్యూ ఆఫీసుల ముందు గులాబీ ధర్నా!

3 మూడో రోజు:వంటింటి నుంచి ఉద్యమ వేదికకు...

మహిళల వంటా వార్పుతో కాంగ్రెస్పై సెగ!

4 నాలుగో రోజు:ఉద్యోగం కోసం యువత గళం..

హామీల లెక్కలు అడిగిన గులాబీ దండు!









# ఆరు గ్యారంటీలు కాదు.. ఆరు మోసపూరిత హామీలు

## 5వ రోజు కొనసాగిన బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

## హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు









హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్పేట్, మదీనాగూడ డివిజన్లలో కాంగ్రెస్ వి ఆరు గ్యారంటీలు కాదు.. ఆరు మోసపూరిత హామీలు పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాకీ కార్డులు, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని శంభీపూర్ రాజు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక భృతి, కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి పథకం, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు వంటి హామీలను కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. దీంతో మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు.

### ప్రజల తరఫున పోరాటం కొనసాగుతుంది

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. హామీల అమలు కోసం ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ఐదో రోజు నిరసన కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.



## ఆటో కార్మికులకు బాకీ రూ.36 వేలు

# ఎప్పుడు చెల్లిస్తావ్ రేవంత్ రెడ్డి?

కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఐదో రోజు సుచిత్ర చౌరస్తా నుంచి జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఆటో కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆటో కార్మికులకు రూ.36 వేల బకాయి

ఎన్నికల సమయంలో ప్రతి ఆటో కార్మికుడికి ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పేర్కొన్నారు. మూడు సంవత్సరాలు గడిచినా ఆ హామీ అమలు కాలేదని, కనీసం 12 పైసలు కూడా చెల్లించలేదని ఆరోపించారు. దీంతో ప్రతి ఆటో కార్మికుడికి ప్రభుత్వం రూ.36 వేల బకాయి పడిందని అన్నారు. ఆ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

### మౌలిక వసతులపై ప్రభుత్వ వైఫల్యం

హైదరాబాద్లో రాత్రివేళ అనేక ప్రాంతాలు చీకటిమయంగా మారుతున్నాయని విమర్శించారు. కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడం అటుంచి, ఉన్న వీధి దీపాల నిర్వహణ కూడా ప్రభుత్వం చేయలేకపోతోందని అన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ మూతలు కుంగిపోయినా వాటిని మార్చకపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు.

### నార్త్ హైదరాబాద్కు మెట్రో ఎప్పుడు?

- వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్త్ హైదరాబాద్కు మెట్రో రైలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే అన్నారు. నార్త్ హైదరాబాద్ను పక్కన పెట్టి ఫోర్త్ సిటీకి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.మెట్రో సాధన సమితి, ప్రజల తరపున పలుమార్లు ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు.




### ఫోర్త్ సిటీపై తీవ్ర విమర్శలు

ప్రజలు నివసించేందుకు అవసరమైన మౌలిక వసతులు కూడా లేని ప్రాంతాన్ని ఫోర్త్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. హైదరాబాద్ మహానగరంలోని ప్రస్తుత మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించకుండా కొత్త నగరం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
### సుచిత్ర నుంచి జీడిమెట్ల గాంధీ విగ్రహం వరకు భారీ ఆటో ర్యాలీ





### కొబ్బరికాయల రాజకీయాలు ఆపాలి

స్థానిక కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కేవలం ఫోటో ఫోజులకు పరిమితమవుతున్నారని కేపీ.వివేకానంద్ విమర్శించారు. ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రారంభోత్సవాలు, కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమాలతో రాజకీయ ప్రచారం చేసుకోవడం మానుకోవాలని సూచించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయం.. కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం అని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

